




www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 12 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 203 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

### ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్








## జిఎస్టీ స్కామ్‌లో ఈడీ రంగ ప్రవేశం

### మాజీ సిఎస్ సోమేశ్, తదితరులపై అనుమానం



## పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### ప్రతి ఒక్కరికీ నాణ్యామైన విద్య అందించే లక్ష్యం

### పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

### శంకుస్థాపనంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం,అక్టోబర్11(అక్షరం న్యూస్):**
పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య






## 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్

### లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే


### పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు

### అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం

### కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,అక్టోబర్ 11(అక్షరం న్యూస్):**
తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురిచి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే









# పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్కా వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూల్, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్

విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అం2టూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిఎస్టీ స్కామ్‌లో ఈడీ రంగ ప్రవేశం

హైదరాబాద్,అక్టోబర్ 11: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగంప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కనుసన్నల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, జీఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీని ఎఫ్‌ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఏ5గా ఉన్నారు. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది. దేశవ్యాప్తంగా 220 కన్నా ఎక్కువ కంపెనీలు నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందాయని ఈడీ భావిస్తోంది. ఇందులో తెలంగాణకు చెందినవి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇటీవలే అహ్మదాబాద్?లో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక జర్నలిస్టు కూడా ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం జరిగిందని భావించిన ఇడి ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చింది.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

**విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు**

**ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం**

**లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి**

ఖమ్మం,అక్టోబర్ 11: కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళు తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు



కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగ

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపన**

**మారనున్న విద్యారంగ పరిస్థితులు**

**పేదల విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన**

హైదరాబాద్,అక్టోబర్ 11: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పునాదిరాయి వేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు.

ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. చిత్తశుద్ధితో పేదల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అందుకే ఇలాంటి పాఠశాలలు 28 ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మౌలిక సదుపాయలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పథకం కింద రూ.657 కోట్లు కేటాయించినట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్కూళ్లు పెట్టి వసతులు కల్పించలేదన్నారు. ఇప్పుడు తాము మాత్రం రూ.125 నుంచి రూ.150 కోట్లతో అద్భుతమైన నిర్మాలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేయబోయే స్కూల్‌కు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం మల్ల భట్టి విక్రమార్క. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. వాటిని సరిచేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడించారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బోధన అందిస్తామన్నారు. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ దశల వారీగా మిగతా నియోజకవర్గాల్లో కూడా కట్టిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలంలో అడవి సోమన్ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యతోపాటు మిగతా రంగాల అభివృద్ధి కోసం తాము సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు శ్రీధర్ బాబు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు అప్పులు పెరిగాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. పేదలకు ఉన్నత విద్యా కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు యా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం వద్ద నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. సుమారుగా 20 ఎకరాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాత సౌకర్యాలు కల్పిస్తారు. రెండు అంతస్తుల్లో క్లాస్ రూమ్‌లు, మూడు అంతస్తుల్లో బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, 5 అంతస్తుల్లో సిబ్బందికి వసతి సౌకర్యాలు.. ఇలా వేర్వేరు బ్లాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు ఉండేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే లైబ్రరీలో 5వేల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. 900 మంది ఒకేసారి కూర్చుని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను నిర్మించనున్నారు.



## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

హైదరాబాద్,అక్టోబర్11: నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 271 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ సర్కార్ ఇప్పటికే 7,300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6,500 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్), 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం నాడు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా ప్రకటనతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసేందుకు గడువు ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించ నున్నారు. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

## టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా

**బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్**

ముంబై,అక్టోబర్ 11:టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్÷-సక్రు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

## మూసీ మురికిని ఏం చేస్తారు

**మూసీలో ఉన్నవారంతా పేదలే**

**వారికి అండగా బిజెపి ఉంటుంది**

**370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,అక్టోబర్ 11(ఆర్ఎన్ఎ): మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగు నీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని.. 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ధనవంతులు ఎవరూ లేరు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందు వాళ్లతో చర్చించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం.. అ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది? కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారఅని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనకూడా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార్ఖండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఆర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. పదేళ్ల భాజపా పాలనలో భారతదేశం అంతర్జాతీయంగా బలపడుతోందన్నారు.

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు

**ప్రభుత్వంజీవో జారీ**




హైదరాబాద్,అక్టోబర్11 : ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సర్పంచి లేదా ప్రత్యేక అధికారి, కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్మన్‌గా మున్సిపాలిటీ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనున్న ఈ కమిటీలు.. లబ్దిదారులకు అవగాహన కల్పిస్తాయి. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## నిస్వార్థ సంఘ సేవకున్ని గెలిపించండి...!

### పట్టణానికి సేవ చేసే భాగ్యం కల్పించండి. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి. ఆర్యవైశ్య అధ్యక్ష అభ్యర్థి సిద్ధంశెట్టి వేణు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 11 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికలు ఈనెల 13న జరుగుతున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమైనారు. ఇందులో భాగంగా వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ.. పట్టణ ఆర్యవైశ్యులందరికి, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులందరికి, యువకులకు నా హృదయపూర్వక నమస్కారములు వేములవాడ పట్టణ వైశ్య సంఘానికి జరుగుతున్న ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో నేను అధ్యక్షునిగా పోటీ చేయుచున్నాను. నేను గతంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా విశేష సేవలందించినాను. తేది : 13-10-2024, ఆదివారం రోజున ఉ? 9-00 గం?ల నుండి మ? 4-00 గం?ల వరకు శ్రీ వాసవి కళ్యాణ మండపం, వేములవాడలో జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని ఎన్నికల్లో, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులందరు మీ అమూల్యమైన ఓటు యువకున్ని, విద్యావంతున్ని, అనుభవజ్ఞున్ని, వివాదరహితున్ని, నిస్వార్థ సంఘ సేవకున్ని అయిన నాకు మీ అమూల్యమైన ఓటును బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబర్ 4 బీరువా గుర్తుపై ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. దసరా పండుగ సందర్భంగా హరిమల గార్డెన్ లో ఆత్మీయులతో కలయిక..... అనంతరం విందు. జరగబోయే ఆర్యవైశ్య ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీరువా గుర్తుకు ఓటు వేయాలని కోరారు.




## ఊరువాడ కలుద్దాం.. ఎర్ర శ్రీనివాస్ ను గెలిపిద్దాం...!

### ఎర్ర శ్రీనివాస్ దే విజయం అని విశ్లేషకుల అంచనా.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 11 (అక్షరం న్యూస్):**
వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా బరిలో ఉన్న ఎర్ర శ్రీనివాస్ పట్టణంలోని మార్కెట్ ఏరియా, జాతర గ్రౌండ్, టెంపుల్ ఏరియాలో ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఇంటింటి ప్రచారం విస్రుతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బరిలో ఉన్న ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు కాకుండా ఎప్పుడు ప్రజలలో వుండే నన్ను గెలిపించమని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించగా ప్రతి కుటుంబం నుండి వైశ్య సోదర సోదరీమణులు విజయం మీదే అంటూ హామీ ఇస్తున్నారని అన్నారు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పట్టణ అధ్యక్షుడిగా బరిలో ఉంటున్నానని గతంలో కూడా సంఘ అభివృద్ధికి విశేష సేవ చేశానని అర్ధరాత్రి అపరాత్రి అని తేడా లేకుండా మన సంఘ సభ్యుల సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడానికి ఛాయాశక్తుల కృషి చేస్తానని ప్రతి ఒక్క ఆర్యవైశ్య సంఘ సభ్యులు నన్ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి గెలిపిస్తే మీకు ఒక సోదరుడుగా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని సంఘంను అభివృద్ధి చేస్తూ బలోపేతం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా ప్రతి పేద వైశ్య కుటుంబాలకు తనవంతుగా సహాయం చేసి ఆదుకుంటానన్నారు.

## జీడీకే 11 బొగ్గు గని నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు జీడికే 11 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా శుక్రవారం గని ఆవరణలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు వడ్డించడం జరిగింది. సింగరేణి కార్మిక వర్గంకి కాంగ్రెస్ ప్రభుత్వం లో 33% లాభాల వాటా ప్రకటించి కాంటాక్ట్ కార్మికులకు చరిత్రలో లేనివిధంగా 5000 రూపాయలు ఇచ్చింది అని చెప్పడం జరిగింది
11 ఇంక్లైన్ కార్మికులకు ప్రధాన సమస్య డ్యూటీకి వెళ్ళే రోడ్డు మార్గమును శాశ్వతంగా రోడ్డు ఏర్పాటు చేసి త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది..సింగరేణి కార్మికుల ఆశీర్వాదంతోనే భారీ మెజార్టీతో నేను విజయం సాధించనని మీకు ఏ కష్టం వచ్చినా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ పురోగతి ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో రామగుండం ప్రజానీకం సింగరేణి కార్మిక కుటుంబాలు సంతోషంగా ఉండాలని అన్నారుసింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు అందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి సుదర్శన్ సింగరేణి అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం...!

### సమాజ శ్రేయోభిలాషి బుస్స బ్రదర్ ను ఆశీర్వదించండి. ఆర్యవైశ్య ఎన్నికల్లో విజయం వైపు పయనం.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 11 (అక్షరం న్యూస్):**
తమకు ఒక్క అవకాశం ఇచ్చి ఓట్లు వేసి గెలిపిస్తే సంఘం అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని సమాజ శ్రేయోభిలాషి,బుస్స దశరత%శీ% మీ అందరి ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా భారీ మెజారిటీతో గెలుపు దిశలో విజయం సాధించ బోతున్న సందర్భంగా ధన్యవాదముల తో జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులకు రాష్ట్ర, మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులకు నమస్కారాలు తెలియజేస్తూ 13/10/2024 జరుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలలో మా అన్న బుస్స దశరథ%శీ% పోటీ చేస్తున్నారు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటతో గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను మా బుస్స బ్రదర్స్ మంచి కోరుకుంటాం ,మంచి పనులు మాత్రమే చేస్తాం. మా దృష్టికి వచ్చిన వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటా%శీ%. మంచి కొరకు ప్రాణాలు దారపోస్తం మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడుతాం సమస్యలు, కష్టాలు గల వారికి, అన్యాయం జరుగుచున్న వారికి అండగా ఉంటాం 10 మందికి ప్రయోజనాలు కలిగించే పనులు ఎవరు చేసిన అట్టి కార్యక్రమాల్లో ముందు వరుసలో వుంటాం 40 సంవత్సరాలుగా దాదాపు 20 సంస్థలలో భాధ్యతలు తీసుకున్నాం ప్రతి సంస్థ అభివృద్ధిలో మా వంతు కృషి చేసినా%శీ% సంస్థల అభివృద్ధికి పాటు పడినాం మిత్రులారా ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక సామాజిక కార్యక్రమాలు చేసినాము. మీరు అవకాశం ఇస్తే యింకా కూడా చేస్తాం చేస్తున్న వారిని ప్రోత్సహిస్తాం మాకు 66 సంవత్సరాలు మా 40 సంవత్సరాల జీవిత కాలంలో మా వద్దకు వచ్చిన వందల సమస్యలు పరిష్కారం చేశాం కానీ మేము ఎవ్వరి వద్ద 1 రూపాయి కూడా ఆశించలేదు. యిరువర్గాలను మెప్పించి ఒప్పించి పరిష్కారం చేశామని గర్వంగా చెప్తున్నాం మిత్రులారా ఒకరిద్దరి సమస్యల్లో కటువుగా మాట్లాడి ఉండవచ్చు మంచి కోరే సంఘ శ్రేయోభిలాషులు , సమాజ శ్రేయోభిలాషులు మా బుస్స బ్రదర్స్ మంచి ఉన్నత భావాలు కలిగిన మీ అందరి ఆశీస్సులు కోరుకుంటూ యింకా కొన్ని మంచి కార్యక్రమాలు చేయుటకు , దేశం కోసం, ధర్మం కోసం, మంచి సమాజం కోసం పాటుపడే బుద్ధి మంతులను, దైర్య వంతులను, ఏ రాజకీయ పార్టీలో నైన వుండనీ ఏ సంఘంలో అయిన వుండనీ నీతి నిజాయితీ కలిగిన, దాన గుణం కలిగిన, మంచి సలహాలు సూచనలు చేసే,గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారితో ఒక మంచి సమాజం నిర్మాణం కోసం అందరం కలసి ఒక "సమస్యల పరిష్కార కమిటీ "గ్రూప్ ఏర్పాటుకు కృషి చేద్దాం "ఏద్దుకు ఎగేసి, బట్టె కు తలుగు వేసే సంస్కృతి" మాది కాదు మిత్రులైన శత్రువునైన మంచి మార్గం వైపు మళ్లించి ప్రేమించే వ్యక్తిత్వం బుస్స బ్రదర్స్ సొంతం అని గర్వంగా చెప్తాం మిత్రులారా మంచి పనులే చేద్దాం సమాజ శ్రేయోభిలాషులుగా సంఘ శ్రేయోభిలాషులుగా జీవితం చరితార్థం చేసుకుందాం మిత్రులారా మీ ఆశీస్సులు అదరాభిమానాలు కోరుకుంటాం ఒక్కసారి అవకాశం వచ్చి చూడండి.




## దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి అక్టోబర్ 11 అక్షరం ప్రతినిధి**
కొండాపూర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాద్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలసి దసరా జరుపుకుంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. దుర్గామాత ఆశీర్వాదాలు ప్రజలందరికీ ఉండాలని, సుభిక్షంగా ఉండాలని, సిరిసంపదలు వెల్లివిరియాలని దుర్గామాతను వేడుకుంటున్నానని తెలిపారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు దసరా పండుగ

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)
విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. దసరా పండుగను మన సంస్కృతి, సంప్రదాయాల పరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని దసరా పండుగ భారతీయ ఆచార వ్యవహారాల్లో మంచి పై చెడుపై విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. చెడు పైన సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ధర్మానికి గెలుపు ప్రతి మనిషికి స్ఫూర్తి నింపుతుందన్నారు.
ఈ దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ, శమి పూజ తో పాటు శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. పెద్దలకు సేవ చేయడం, వారి ఆశీర్వాదాలు పొందడం మన సంస్కృతి విలువలను గుర్తు చేస్తుందన్నారు. ఈ దసరా రోజున విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు కొత్త ఆశలతో, నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, అందరికీ నామ దసరా శుభాకాంక్షలు తెలిపారు.




















## దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కందుల సంధ్యారాణి

**జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని పలు మండపాలలో కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలని శుక్రవారం బిజేపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు..నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు కాలికామాతా అవతారంలో దర్శనమిస్తున్న దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు స్థానిక దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "అమ్మవారి కృపతో ప్రతీ ఒక్కరూ సమాజ సేవ కొనసాగించాలని అన్నారు...యువతలో భక్తి భావన పెంపొందించడానికి, వారికి సనాతన ధర్మం, సంస్కృతీ, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అవసరం ఉందన్నారు. భక్తి సంబంధిత కార్యక్రమాలు, పూజలు, యాత్రలు, భజనలు, కీర్తనలు వంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనే అవకాశం కల్పించడం ద్వారా వారిలో భక్తి భావన పెంపొందుతుంది అన్నారు...నవరాత్రులు వారు చేసిన పూజా ఫలితం ప్రతీ ఒక్కరికీ అందాలని ఈ సందర్భంగా అమ్మవారిని వారు కోరుకున్నారు...



ఈ కార్యక్రమంలో వారితో పాటుగా అజయ్,టింకూ,శ్రీదేవి,భాగ్య,ప్రశాంత్,అరవింద్,సుమన్,సతీష్,నాగరాజు తదితరులు పాల్గోన్నారు..

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ..

### రామగుండం నియోజకవర్గ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు.... మాజీ ఎమ్మెల్యే చందర్

**జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబించే విధంగా ప్రజలందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ దసరా పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రతి ఇంట సంతోషంగా నిర్వహించుకోవాలని రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్ కోరారు. సకల జనులందరికీ విజయదశమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... హిందూ సాంప్రదాయంలో విజయదశమి పర్వదినం రోజున జమ్మిచెట్టును పూజించటం సాంప్రదాయంగా వస్తుందని పూర్వికులు ఆచరిస్తున్న సంప్రదాయాన్ని నేటికీ ఆచరిస్తూ వస్తున్నామని ఇలాగే మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. దసరా పండుగ రోజున జమ్మి పూజను నిర్వహిస్తారని అనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులు ఆత్మీయులకు పంచుతూ తమ ఆనందాలను వ్యక్తం చేస్తారని




పేర్కొన్నారు. ఈ విజయదశమి సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ రావు ఇచ్చిన 500 మొక్కలను పార్టీ లకు అతీతంగా నాటాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు. కార్యకర్తలు కూడా ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు.

## ఎన్‌టిపిసిఆర్ ఈడి ప్రేమ్ ప్రకాష్‌ను సత్కరించిన యూనియన్ అసోసియేషన్లు

**జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి స సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్ రామగుండం ఎన్టిపిసి పర్యటన సందర్భంగా శుక్రవారం కాకతీయ ఫంక్షన్ హాల్ లో యూనియన్ అసోసియేషన్ లతో ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ బండారి కనకయ్య సత్యనారాయణ రాములు గోపాలరావు తదితరులు హాజరయ్యారు. ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రేమ్ ప్రకాష్. దంపతులను శాలువాలతో సత్కరించారు. అనంతరం అధికారుల సంఘం నేతలు సతీష్ విశ్వనాథ్ తదితరులు ఆర్ఈడి కి సన్మానం చేశారు. ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు మహేంద్ర నాథ్ రాజనర్సయ్య కనకరాజు బాద అంజయ్య శంకర్ తదితరులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఈడి ప్రేమ్ ప్రకాష్ మాట్లాడుతూ ఎన్టిపిసి అన్నింటిలోకెల్ రామగుండం నెంబర్ వన్ గా ఉందని అన్నారు. మంచి నిపుణులైన అధికారులు ఉద్యోగులతో రామగుండం ఎన్టిపిసి విజయ యాత్ర కొనసాగిస్తుందని అన్నారు. యువ ఇంజనీర్లు ప్రస్తుతం తమ నైపుణ్యంతో మరింత ముందుకు తీసుకుపోతున్నారని అభినందించారు. యూనియన్లు అసోసియేషన్లు ఎప్పటికప్పుడు యాజమాన్యానికి సహకరిస్తూ పారిశ్రామిక శాంతికి దోహదపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎగ్జికటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు ఈజీఎంచరు విజయ్ కుమార్ సిగ్గర్ అధికారులు జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.





## అక్ష శ్రీవల్లి ని అభినందించిన.. తల్లాడ మండల బిజెపి పార్టీ నాయకులు

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11( అక్షరంన్యూస్)**
తల్లాడ పట్టణానికి చెందిన తమ్మిశెట్టి కృష్ణ స్వప్న దంపతుల కూతురు అక్ష శ్రీవల్లి ని అభినందించిన భారతీయ జనతా పార్టీ నాయకులు దేశవ్యాప్తంగా జరిగిన నీట్ (మెడికల్) ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఉత్తీర్ణత పొంది అత్యుత్తమమైన ర్యాంకును సాధించి ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఓరుగల్లు కాలేజీ నందు మెడికల్ సీటును పొందిన కుమారి అక్ష శ్రీవల్లి ని అభినందించిన బిజెపి పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండే అక్ష శ్రీవల్లిచదువులలోఎంతో ప్రతిభ కనబరిచి పదవతరగతి వరకు తల్లాడ లోని యూనివర్సల్ పాఠశాల యందు చదివి 10 జీపీఏ తో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్ ఖమ్మంలోని కళాశాలలో బైపిసి చదివి అందులో కూడా 10 జిపిఏ పొంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకు సాధించి మెడికల్ సీటును సంపాదించిన అక్ష శ్రీవల్లి పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువుకొనుటకు పేదరికం అడ్డురాదని నిరూపించినది ఆమె అభినందనీయురాలని, అక్షశ్రీవల్లిని ఈ విధంగా తీర్చిదిద్ది ప్రతిభావంతురాలుగా చేసిన తల్లిదండ్రులు ఆమెకు విద్యను అందించిన గురువులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్షశ్రీవల్లి ఇంకా మరిన్ని చదువులు చదివి ఆమె చదివే కళాశాల యందు ప్రథమ స్థానంలో ఉంటూ మన తల్లాడ పట్టణానికి మన జిల్లాకు పేరు తేవాలని భవిష్యత్తులో మంచి డాక్టర్రై సమాజానికి పేద ప్రజలకు ఇతోదికంగా సేవలందించాలని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తల్లాడ మండల నాయకులు ఆపతి వెంకట రామారావు చల్లా నాగులు గాదెకృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు రాయల రమేష్ పెరిక కిరణ్ చల్లా నరేష్ ఎల్లంకి సుధాకర్ తల్లిదండ్రులు తమ్మిశెట్టి కృష్ణ స్వప్న వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రెండు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు...!

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం లో 3 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు.**

**నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 11 (అక్షరం న్యూస్):**
పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత జిల్లాలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 2 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ 2 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎటువంటి మార్పులు లేవని , మొత్తం 287 స్కూల్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు నూతన పోలింగ్ కేంద్రాలు పెరిగాయని , అదేవిధంగా 3 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మారిందని , అటు వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ మరియు సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్ రమేష్ , బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఏ.రమేష్, భాజాపా పార్టీ ప్రతినిధి రేగుల కనకయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి అహ్మద్ ఖాన్, భారాస పార్టీ ప్రతినిధులు రహీం, జి.రాజన్నతెదెపా పార్టీ ప్రతినిధి శంకర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్ పర్సన్ (విజన్ కేర్)గా సంధినేని గోపాల్ రావు




**జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లయన్స్ క్లబ్ 320 జిల్లా కమిటీ చైర్ పర్సన్ (విజన్ కేర్) గా ఎన్టిపిసికి చెందిన సందినేని గోపాల్ రావు ను నియమించామని జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రం జారీ చేశారు. ఒక ఏడాది పాటు ఈ పదవిలో ఆయన కొనసాగుతారు. లైన్స్ క్లబ్ చేపడుతున్న కంటి ఆపరేషన్లు చికిత్స శిబిరాలు అన్నింటిని ఇకనుంచి గోపాల్ రావు పర్యవేక్షించరున్నారు. కంటి ఆపరేషన్ల శిబిరాలను విజయవంతం చేయడం లయన్స్ క్లబ్ సభ్యులను చేర్పించడం కంటి ఆపరేషన్లకు పేదవారిని ప్రోత్సహించడం ఇకనుంచి ఆయన చేపట్టనున్నారు. గత రెండు సంవత్సరాలుగా వరుసగా గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. మూడేళ్ల కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు ఈ క్రమంలో ఆయనకు ఈసారి జిల్లా క్యాబినెట్లో స్థానం లభించింది. తనకు లభించిన ఈ పదవికి న్యాయం చేస్తానని గోపాలరావు అన్నారు.

# విషాదం ఘటన .. కొడుకులు లేక తండ్రి చితికి నిప్పు పెట్టిన కూతురు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 11 (అక్షరం న్యూస్):**
కంటికి రెప్పలా కాపాడే కన్న తండ్రి ఒక్కసారిగా దూరమైతే ఆ బాధ వర్ణణాతీతం . ప్రతి తండ్రి నాకు ఒక్క కొడుకు ఉంటే బాగుంటుంది అనుకుంటాడు. శ్వాస విడిచాక కొడుకే కదా నిప్పు పెట్టేది.... కానీ కొడుకులు లేని వాళ్ళ పరిస్థితి ఏంటి,కిష్టంపేట లో కన్నా తండ్రి అనారోగ్యంతో చనిపోగా.......పుట్టెడు దుఃఖంతో తండ్రికి కూతురు తలకొరివి పెట్టింది. ఈ హృదయ విదారక ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట లో వెలుగుచూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కిష్టంపేట గ్రామానికి చెందిన రాపర్తి ఈశ్వరయ్య (ఈశ్వర్ )75 వృత్తి రీత్యా కుట్టు మిషన్ కూడుతూ జీవనం సాగిస్తున్నాడు . గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం చనిపోయాడు. మృతుడికి కుమారులు లేక పోవడంతో కూతురు ప్రణాళి తండ్రి చితికి నిప్పు పెట్టింది.ఇది ఇలా ఉంటే.. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో మంచన పట్టిన ఇంటి పెద్ద మరణించడంతో ఆ కుటుంబం రోడ్డున పడినట్టు అయింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు . మొకానపెల్లి దేవరాజు. వంకాయల కార్తీక్.మ్యాదరి రాములు. లాగిశెట్టి నరేష్. లాగిశెట్టి నాగేశం.బాణాల లక్ష్మా రెడ్డి. పోతుగంటి రఘు పతి. మ్యాదరి లక్ష్మి రాజం. మ్యాదరి తిరుపతి. అనుపల బాబు, ఆది మల్లేశం. బండ మల్లేశం.నాగుల గంగయ్య. కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా రెండోసారి డాక్టర్ కే.వి కృష్ణారావు నియామకం



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కే.వి కృష్ణారావు గత ఆరు సంవత్సరాల నుండి తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే నినాదంతో తెలంగాణ ఉద్యమకారులను భాగస్వాములు చేసి ప్రభుత్వం ఏర్పాటు లో సమర్ధవంతంగా పనిచేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో డాక్టర్ కే.వి కృష్ణారావు చేసిన కృషి నీ గ్రహించి రెండోసారి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు . ఈ సందర్భంగా డాక్టర్ కే.వి కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమకారులందరును కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకై పోరాడి ఉద్యమని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు . తమపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .










# రసాభాసగా మారిన చెక్కుల పంపిణీ

- నాయకులు ప్రజల జీతగాళ్లు..
- స్థానిక సంస్థల్లో మంచివారిని ఎన్నుకోవాలి..
- నాయకుల మాటలు నమ్మవద్దు..
- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..





**ఆర్మూర్, అక్టోబర్ 11 (అక్షరం న్యూస్)**

ఆర్మూర్ పట్టణంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారి గందరగోళానికి దారితీసింది. వాగ్వాదాలు, గొడవలు సద్దుమణిగిన తర్వాత ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఆర్మూర్, ఆలూర్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పనికిరాని రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు పట్టించుకోవద్దన్నారు. ఈ పథకాల డబ్బులు ప్రజలవి అన్నారు. పార్టీలు వేరైనా ఇలాంటి కార్యక్రమాలు పేదవారికి భరోసానిస్తాయన్నారు. ఈ డబ్బులు ప్రజలవి కాబట్టి పథకాలు ఆగవని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధుల మాటలను నమ్మవద్దని సూచించారు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజల జీతగాళ్ళన్నారు. ప్రజలు అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. తనకు అన్ని మతాలు ఒకటేనని స్పష్టం చేశారు. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే ఉండాలని, ఆతర్వాత అందరూ కలిసిమెలిసి పనిచేయాలన్నారు. రాజకీయాలలో ఎవరు శాశ్వతం కాదన్నారు. గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రక్షాళన జరగాలని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మంచివారిని, సేవలు చేసే వారిని గుర్తించి ఓట్లు వేసి ఎన్నుకోవాలన్నారు.

విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ సుంకేట్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశారన్నారు. రైతులకు రుణమాఫీ, విద్యుత్తు జీరో బిల్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తదితర హామీలను నెరవేర్చారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందన్నారు.

చైర్ పర్సన్ కు అవమానం..

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే పేరు మాత్రమే ఉండడంతో చైర్పర్సన్ వన్నెల దేవి లావణ్య, కౌన్సిలర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు హుటాహుటిన మరో ఫ్లెక్సీని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేశారు. సభా వేదికపై పట్టణ ప్రథమ పౌరురాలు వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ మాట్లాడవలసి ఉండగా అధికారులు మొదట ఎమ్మెల్యేతో మాట్లాడించారు. దీంతో విత్తన అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపారు. చివరికి మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య మాట్లాడడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే సభ వేదిక పైనుంచి నిరసన వ్యక్తం చేస్తూ వెళ్లారు. జోక్యం చేసుకొని రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి ఎమ్మెల్యేను తిరిగి ఆహ్వానించి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎంఐఎం, కౌన్సిలర్లతో ఎమ్మెల్యే వాగ్వాదం..

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జాహిర్ అలీ గతంలో ఇచ్చిన చెక్కులు చెల్లుబాటు కాలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందించి తన దృష్టికి ఎందుకు తీసుకొని రాలేదని, ఇది ఓల్డ్ సిటీ కాదని తన నియోజకవర్గంలో మత రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కౌన్సిలర్ లు ఆకుల రాము, లింబాద్రిగౌడ్ తదితరులు ఎమ్మెల్యేలతో సభా వేదికపై వాగ్వాదానికి దిగారు. ఫ్లెక్సీతో ప్రారంభమైన గొడవ చెక్కుల పంపిణీ వరకు కొనసాగి రసాభాసగా మారింది. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరితో ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో రావడంతో ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ కు చెందిన ఎస్సైలు పోలీసులతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసులు పలుమార్లు నాయకులను సముదాయించి వాగ్వాదం, గొడవలు జరగకుండా శాంత పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మును భాయ్ కౌన్సిలర్లు ఇంతియాజ్, జనార్ధన్ రాజు, బారడ్ రమేష్, బాదాం రాజ్ కుమార్, ప్రసాద్, అతిక్, ఫయాజ్, తాసిల్దార్ లు హరీష్ రావు, ఆలూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు ఉదయ్, రోహిత్ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కవచాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనాది నుండి గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధికి గీతా కార్మికులదే అగ్ర భాగం**

**గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడింది.:నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**





**నర్సంపేట అక్టోబర్ 11(అక్షరం న్యూస్)**

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 199 ఉంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కాటమయ్య కవచం కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అనాది నుండి గీత కార్మికులు గ్రామాలలో ఆర్థిక అభివృద్ధికి అగ్రభాగాన నిలిచారని గీత కార్మికుల కులవృత్తి ద్వారా గ్రామాల్లో ఉన్నటువంటి డబ్బు పట్టణాలకు వెళ్ళేది కాదని ఈరోజు ఇంగ్లీష్ మందులతో యువకులు ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందని ఎంతో నాణ్యమైన కళ్ళు ప్రజలకు అందించి వారి ఆరోగ్యానికి గీత కార్మికులు దోహదపడేవారని కులవృత్తుల ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. గీత కార్మికులకు మేనిఫెస్టోలో ఉన్న విధంగా అన్ని పథకాలను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గీత కార్మికులకు కంఠమహేశ్వర స్వామి దేవాలయాలకు అవసరమైన సహకారాన్ని అందిస్తానని ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తాత్కాలికంగా దెబ్బలు తాగిన వారికి గతంలో పదిహేను వేల రూపాయలు ఇచ్చేవారని రాబోయే రోజుల్లో 25000 ఇచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు గాను నర్సంపేట మండలంలోని 34 మంది గీత కార్మికులకు చెన్నారావుపేట మండలంలో 24 మంది గీత కార్మికులకు దుగ్గొండి మండలంలో 31 మంది కార్మికులకు ఖానాపురం మండలంలో 37 మంది కార్మికులకు నల్లబెల్లి మండలంలో 33 మంది కార్మికులకు నెక్కొండ మండలంలో 40 మంది కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత ఎక్సైజ్ శాఖ డిఎస్పి మురళీధర్ సిఐ నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్. మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు అనంతుల రమేష్ గోపా డివిజన్ అధ్యక్షులు రాముని సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వంసం చేసిన బతుకమ్మ విగ్రహాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట అక్టోబర్ 11 (అక్షరం న్యూస్)**

ప్రతి గ్రామంలో రౌడి సంస్కృతి మళ్లీ మొదలవుతున్నాయు ఎంఎల్ఏ గా కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత తన చేతిలో వాళ్ళ పార్టీ కార్యకర్తలు ఉన్నారా లేకపోతే ఎమ్మెల్యేనే ప్రోత్సహించి రెచ్చగొడుతున్నారని చర్చ ప్రజల్లో జరుగుతుంది.పోలీసుల పనితీరు కూడా బాగాలేదు , పార్టీలను బట్టి వాళ్ళ వైఖరి వాళ్ళ మాట విధానం ఉన్నది, జరిగేటువంటి ఆధారాలు మా పార్టి శ్రేణులు ఇప్పటికే సేకరించారు.దానిమీద దసరా తర్వాత ఖచ్చితంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అవినీతి పెరిగింది అరాచకాలు పెరిగినాయి గ్రామాల్లో ప్రజలకు ఏ పనులు కావాలో దృష్టిలేదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వచ్చిన తరవాత అనేక అభివృద్ధి పనులు రద్దు చేసింది.మన సంస్కృతికి సంప్రదాయానికి ప్రతికైన బతుకమ్మ విగ్రహాలను కూల్చడం ఇవాళ దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామంలో జరిగింది దీనిపైన పోలీసులు చర్యలు తీసుకోవాలి రాత్రి నల్లబెల్లి మండల కేంద్రంలో డిసిపి, ఏసిపి, సీఐ, ఎస్సైలు , పోలీస్ మొత్తం ఒక గ్రామం లోని నిన్న బందోబస్తు నిర్వహించి బతుకమ్మ ఆడించడం ఆశ్చర్యానికి గురిచేసింది మహిళల యొక్క స్వేచ్ఛకు భంగం కలిగించినారు పోలీసులు ఎవరి ఆదేశాలతో అంతమంది పోలీసులు వచ్చారు అంతమంది పోలీసులు అక్కడికి వచ్చి చేసింది ఏముంది .బిఆర్ఎస్ కార్యాలయం ధ్వంసం చేస్తే కాంగ్రెస్ పార్టి నాయకులను ఎవరిని అరెస్ట్ చేయకుండా ఎందుకు ఉన్నారు పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకుల రక్షణ కోసం వందలాది పోలీసులు ఉండడం అనేది సిగ్గు చేటు ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టిన కూడా 100 మంది పోలీసులు ఉండాలి అదేం చిత్రం అర్థం కాలేదు నర్సంపేట నియోజకవర్గం లో ఇవాళ ప్రతీ ఆలోచన విధ్వంసకరంగా ఉంది ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నది జరుగుతున్నటువంటి అభివృద్ధిని కొనసాగించాలి ప్రభుత్వాలు మారినా ఎవరు ప్రజా ప్రతినిధి అయినా పాత అభివృద్ధి ఫలాలను అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసేటువంటి స్ఫూర్తి ఉండాలి గెలిచిన ప్రజా ప్రతినిధులకు ఇవాళ ఆ స్ఫూర్తి లేదు నర్సంపేట నియోజకవర్గ%శీ% లో ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే విధ్వంసంకరమైనటువంటి అరాచకాలు రాష్ట్రంలో ఎలా ఉన్నయో దానికి అదనంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయి ఈ పోలీసులు మనకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలను అరాచక బాధల నుంచి కాపాడుతారు అని మాకు విశ్వాసం లేదు కచ్చితంగా తిరగబడతాం ఇవాళ మైసంపల్లి గ్రామంలో మన బతుకమ్మ సంస్కృతి ప్రతీక బతుకమ్మా విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ వారే ధ్వంసం చేశారు.రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా పోలీసులపై నిరసనలు నర్సంపేట నియోజకవర్గం లో తీవ్రంగా ఉంటాయి అవినీతి ఆధారాలు ఉన్నాయి బిఆర్ఎస్ పార్టీ అనంగానే ఏక వచనంతో మాట్లాడుతున్నారు, కుర్చీలు వేస్తే లేరు, మా నాయకులను సీనియర్ నాయకులను ప్రజా ప్రతినిధులను, చాలామందిని అవమానకరంగా మాట్లాడుతున్నారు నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ వెళ్లి దరఖాస్తు ఇద్దామంటే ఏ పార్టీ అని అడుగుతున్నారు. నేను అడుగుతున్న నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న పోలీస్ అధికారులను మీరూ ఏ పార్టీ సభ్యులు మా వాళ్ళను ఏ పార్టీ అని అడిగితే మీరు ఏం పార్టీ అనేది మేము చెప్పాల్సి వస్తది పోలీస్ స్టేషనులకు తాళాలు పడకుండా చూసుకోండి బయట వేరు నర్సంపేట వేరు ప్రజలు మంచి వారు వాళ్ళ పనులు వాళు ్ళ చేసుకుంటున్నారు , విధ్వంసాలు వద్దు, శాంతియుతంగా ఉండాలి గతంలో మేము పది ఏండ్లు అధికారం లో ఉన్నాం 5 ఏండ్లు పాలన చేశాం నర్సంపేట నియోజకవర్గం లో ఒక్క రాజకీయ కేసు ఇలాంటి ఒక్కటైనా ఉంటే చూపెట్టండి దీనికి కచ్చితంగా స్థానిక ఎమ్మెల్యేనే బాధ్యత వహించాలి నేను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా మన సంస్కృతి వేరు మన పార్టీ విధానం వేరు శాంతియుత విధానమే ఉండాలే వస్తారు పోతారు కానీ మన నర్సంపేట ప్రాంతం శాంతియుతంగా ఉండాలి పాత సంస్కృతి మనకు మంచిది కాదు అరాచక సంస్కృతి దూరమైన తర్వాతేనే నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో 100 కిలోమీటర్ల వేగంతో నడిచింది మళ్లీ అరాచకాలు ప్రారంభమైతే మళ్లీ పాత విధ్వంసమే వస్తది ఊళ్ళని వాళ్ళకాడుల మారుతాయి , అది మంచి పద్దతి కాదు.ఇవాళ తెలంగాణ ప్రజలకు , ఇవాళ దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దు చర్య తెలంగాణ ప్రజలను ముఖ్యంగా తెలంగాణ మహిళలను మన బతుకమ్మను కాలుతో తంతర ఇవాళ కాలుతో తన్నీళ్లు, రాళ్లతో పగలగొట్టిల్లు ఇటుకలతో పగలగొట్టిల్లు దీనికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి వెంటనే నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, గ్రామస్తులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి**

**ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11(అక్షరం న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దసరా పండుగ రోజున ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కొండారెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం నందు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ దేవ సహాయం, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే ముఖ్యమంత్రి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ చేశారు. గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభించే అభివృద్ధి పనులను కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పలు రకాల సూచనలు సలహాలను అందజేశారు.



# భర్త వేధింపులు తాళలేక సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆత్మహత్య.

**అధిక కట్నం కోసం వేధించిన భర్త**

**కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**కూకట్ పల్లి అక్టోబర్ 11(అక్షరం న్యూస్)**

అధిక కట్నం కోసం వేధింపులు తాళలేక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా మూసాపేట మండలం నందిపేట గ్రామానికి చెందిన రావుల సుప్రియ రెడ్డి (26), మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మారెడ్డి పల్లికి చెందిన రాఘవేందర్ రెడ్డి తో మార్చి 24వ తేదీ 2024లో వివాహం జరిగింది. ఇరువురు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం భర్త రాఘవేందర్ రెడ్డి భార్య సుప్రియ రెడ్డిని అధిక కట్నం కోసం పెళ్లయిన నెల నుండే వేధిస్తూ ఉండే వాడని సుప్రియ కుటుంబ సభ్యులు వెల్లడించారు. పెళ్లి జరిగిన సమయంలో 25 తులాల బంగారం 20 లక్షల నగదు తో పాటు గృహోపకరణాలను కట్నంగా అందించామని వారు అన్నారు. కానీ రాఘవేందర్ రెడ్డి తనకు మూడు ఎకరాల భూమితో పాటు అధిక కట్నం కావాలని భార్య సుప్రియ రెడ్డిని మానసికంగా శారీరకంగా వేధిస్తుండడంతో తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన రెడ్డి తన తల్లి కవితకు కాల్ చేసి తన భర్తతో నేను జీవితం కొనసాగించలేనని తెలపడంతోపాటు తన కూతురి అకౌంట్ లో ఉన్న డబ్బులను బలవంతంగా తన అల్లుడి అకౌంట్ లోకి పంపించుకోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన పైన సుప్రియ రెడ్డి తల్లి కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కేపి.హెచ్.బి పోలీసులు వెల్లడించారు

# రాంలీల కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు





చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 11 (అక్షరం న్యూస్ )

విజయదశమి ని పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాధా మనోహర్ దాస్,రామబాణం సంధించిచండానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి విచ్చేస్తున్నట్లు,అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానందం, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, రొడ్డవేని రాజు, పిట్టల రఘు, బ్రహ్మణపెల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆర్య వైశ్య దుర్గా మాత వద్ద లక్కీ డ్రా





చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని వైశ్య భవన్ లోని దుర్గా మాత మంటపం వద్ద ఏర్పాటు చేసిన లక్కీ డ్రా ను విజయదశమి శనివారం రోజున నిర్వహిస్తారు. ఈయొక్క లక్కీ డ్రా లో కూపన్ కీ వంద రూపాయలు గా నిర్ణయించారు.బంపర్ బహుమతి గా హోండా ఆక్టివా ను ఇస్తున్నట్లు,మొదటి బహుమతి గా 100 గ్రాముల సిల్వర్ ని, రెండవ బహుమతి గా ఇద్దరికీ యాభై గ్రాములు వెండి చొప్పున,కన్సులేషన్ బహుమతి గా పది మందికి ఒక్కొక్కరికి పది గ్రాముల సిల్వర్ ని ఇస్తామని వైశ్య భవన్ దుర్గా మాత కమిటీ వారు తెలిపారు. ఈ యొక్క డ్రాను శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.

## మార్కండేయ దేవాలయం లో 22 వ దుర్గా దేవి నవరాత్రోశ్చవములు

### చొప్పదండి లోని మార్కండేయ ఆలయం లో 22 వ సారి నవరాత్రోశ్చవములు



చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో గల మార్కండేయ దేవాలయంలో దుర్గా మాత మంటపం 22 వ సారి దుర్గా మాత నవరాత్రోశ్చవ ములని జరుపతున్నారు.గత 22 సంవత్సరాల నుండి ఈయొక్క మార్కండేయ దేవాలయం లో ప్రతి సంవత్సరము విజయదశమి సందర్భంగా నవరాత్రులను జరుపుతున్నారు.ఈయొక్క దుర్గా మాత మంటపం లో ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా పూజలు నిర్వహిస్తున్నారు.అదే విదంగా ప్రతీ రోజు మంటపం దగ్గర భజన కార్యక్రమం లు కూడా నిర్వహిస్తున్నారు.ఈయొక్క నవరాత్రులలో దుర్గా దేవి అమ్మ వారు వివిధ అవతారంగా పూజలు నిర్వహిస్తారు, దర్శనం ఇస్తారు. మొదటి రోజున మొదటి రోజున శైలపుత్రి అవతారం, రెండవ రోజున బ్రహ్మచారిణి, మూడవ రోజున చంద్ర ఘంట, నాలుగవ రోజు న కూష్మాండ, అయిదవ రోజున స్కంద మాత, ఆరవ రోజున కాత్యాయని, కాలరాత్రి, ఏడవ రోజున మహాగౌరి, ఎనిమీదవ రోజున మహా గౌరీ, తొమ్మిదవ రోజున సిద్ది ధాత్రి, చివరి రోజున రాజరాజేశ్వరి రూపాలలో పూజలు చేస్తారు. అదే విదంగా ఈ మంటపము లో ప్రతీ రోజూ అల్పాహారం వితారణ కూడా చేస్తున్నారు.

## పాత శ్రీరామ టాకీస్ వద్ద గల దుర్గా మాత వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని పాత శ్రీరామ టాకీస్ వద్ద గల నవ దుర్గా సమితి వారు ఏర్పాటు చేసిన దుర్గా మాత మంటపం వద్ద శుక్రవారం రోజున అన్న ప్రసాదసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈయొక్క అన్న ప్రసాద సంతర్పణ కార్యక్రమం కీ పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొన్నారు .ఈయొక్క దుర్గా మాతకు నవ రాత్రులు ఒక్కొక్క రోజు ఒక్కో రకంగా వివిధ రకాల పూజలు చేసి చివరి రోజు అయిన విజయదశమి రోజున నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తారు.

## టీచర్ పోస్టులు సాధించిన వారిని సన్మానించిన ముదిరాజ్ సంఘం

### టీచర్ ఉద్యోగము సాధించిన పిట్టల నరేష్, పిట్టల స్రవంతి లకి సన్మానం



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 11 (అక్షరం న్యూస్ )

మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్ ఉపాధ్యక్షులు నూనె శేఖర్ ఆధ్వర్యంలో చొప్పదండి లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పిట్టల నరేష్(ఎస్జీటీ), పిట్టల స్రవంతి వీరిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయినందుకు సన్మాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గనవేనీ లచ్చయ్య, పిట్టల లచ్చయ్య, పిట్టల నరసయ్య ,పిట్టల భూమయ్య బినవేని మల్లేశం,దారవేణి మల్లేశం ,చొప్పరి సత్తయ్య ,చీకట్ల వీరయ్య ,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## దసరా ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలి : గణేష్ సింగ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : తెలంగాణ సాంస్కృతిక జీవనవిధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మక్త గణేష్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజిస్తారని పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పంగల్లో దసరా ఒకటి. తెలుగు ప్రజలకు దసరా అతిపెద్ద పండగ అన్నారు. ఈ దసరా పండుగ ప్రజలందరికి ధనం, ధ్యానం, విజయం, ఆరోగ్యం, విద్య, సౌభాగ్యం, ఆయు రారోగ్యాలను కలుగజేయాలని అభివృద్ధి సాధించాలని తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శు భసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం జరుగుతుందన్నారు. దసరా ఉత్సవాలను అందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని కోరుకున్నారు.

## అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలి

### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : నవరాత్రి పూజలు అందుకుంటున్న అమ్మవారి కృప రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల పై ఎల్లవేళ్లాల ఉండాలని ఆ దుర్గామాతను కోరుకున్నట్లు స్థానిక శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ తెలిపారు. తన నియోజకవర్గం ప్రజల్లో భక్తిభావాలు అధికమని, ఉత్సవాలు, పర్వదిన వేడుకలు శాస్త్రోక్తంగా జరుపుకోవడం చాలా ఆనందం కలిగిస్తుదన్నారు. శుక్రవారం మార్కడేయనగర్, లక్ష్మీ గూడ, కాటేదాన్, మైలార్దోవ్పల్లి, దుర్గానగర్, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల్లో పూజలందుకుంటున్న అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మార్కండేయనగర్ బస్తీ వాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్ధలతో యువత దీక్ష బూని నిర్వహిస్తుండడం ఆ తల్లి కృపకుపాత్రులను తప్పక చేస్తుందన్నారు. అందరు కలసి మెలసి పూజా కార్యక్రమాలు చేప్పడం వల్ల ఇక్కడి వస్తే భక్తి తో కూడిన వాతావరణం ఎప్పుడూ సంతోషాలను పంచుతుందని గుర్తు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ, బస్తీ పెద్దలతో కలసి కొద్ది సేపు కూర్చొని ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ , కమిటీ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్య నారాయణ. ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షుడు తిరుగరి గోపాల్, ప్రతినిధులు శిరందాసు నరేందర్, తిరుగరి లక్ష్మణ్, నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నవీన్, ప్రతినిధులు మల్లేష్, శివ, సాయి, కాంగ్రెస్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, బోనకుర్తి రాము, శ్రీనివాస్రెడ్డి, గట్టయ్య తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ :మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంబరాన్నంటాయి. మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వీరాంజనేయ స్వామి దేవాలయం అద్యక్షులు గద్దె కృష్ణల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పూలతో బతుకమ్మలను తీసుకువచ్చి ఆడిపాడారు. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి ఆటో పాటలతో మహిళలు అంత ఒక్కచోట చేరి బతుకమ్మ ఆడారు. ప్రకృతిని ఆదరించే గొప్ప పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తూ పూలను దైవంగా పూజించే సంప్రదాయ బద్ధమైన పండగ అంతటి ప్రత్యేకత తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరక పూలు తీరక రంగులతో ఆడుకునే గొప్ప పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : చీకటిపై వెలుగు సాధించిన విజయోత్సవమే ఈ దసరా పండుగ అని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నవరాత్రులు అమ్మవారిని కొలిచి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని వివరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సంతోషంగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరి జీవితంలో అన్ని విజయాలు కలగాలని కోరుతూ ప్రజలందరికి విజయ దశమి శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా ప్రజలు దసరా సమయంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణా రాష్ట్రములో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారన్నారు. ఈ బతుకమ్మ గౌరి పండగ, సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుందని వివరించారు. నవరాత్రి మొదట రోజున బతుకమ్మను పూలతో అలంకరించి తొమ్మిది రోజులు ఒక చోట స్త్రీలంతా చేరి ఆటపాటలు పాడి ఆనందిస్తారని వివరించారు. చివరి రోజున బతుకమ్మను నిమజ్జనం చేసిన తరువాత పండుగ చేసుకుంటారని వివరించారు. ఇది తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : తెలంగాణలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లోని పద్మశ్రీ, తిరుమల గార్డెన్స్ కాలనీలలో బతుకమ్మ ఉత్సవాలలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలలో బతుకమ్మ ఆడేవారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెగోనియా హెూమ్స్ లో బతుకమ్మ వేడుకలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని బెగోనియా హెూమ్స్ కమ్యూనిటీలో ఎంగిలి పూల బతుకమ్మతో పండుగను ప్రారంభించి మహిళలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. చివరి రోజు రంగురంగుల తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మలను అందంగా తీర్చి దిద్ది తయారు చేసుకొని క్లబ్ హౌస్‌కు తీసుకువచ్చి ఆటపాటలతో బతుకమ్మ పాటలు పాడుకుంటూ నృత్యాలు చేశారు. తెలంగాణ జానపద పాటలకు సరిపడ దాండియా ఆటలు ఆడుతూ ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బెగోనియా కల్చరల్ కమిటీ అన్ని బతుకమ్మలకు మొమెంటోలతో సత్కరించి సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు చాలా విశిష్ఠత ఉందని, ప్రకృతి పండుగగా పిలవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి, మణికొండ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అక్క, చెల్లెమ్మలతో కలసి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం ఆయన మాట్లాడుతతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి.. తెలంగాణ ప్రజల జీవన విధానానికి ప్రతీకగా ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తారని తెలిపారు. అక్టోబర్ రెండో తారీఖున అమావాస్యతో మొదలయ్యే సంబరాలు అక్టోబర్ 10వ తేదీన సద్దుల బతుకమ్మతో పూర్తికానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రపంచ స్థాయి మానవ వనరుల తయారీ



- లక్ష్యంగా చర్యలు..రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు..
- అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో స్కూల్ నిర్మాణం..
- కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం..
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన...
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణాలు పూర్తి..
- మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి...

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

బోనకల్: మన విద్యార్థులను ప్రపంచ స్థాయి మానవ వనరులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, లక్ష్మీపురం గ్రామం నుంచి తెలుగు ప్రజలందరికీ విజయదశమి/దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి నుంచి ప్రారంభించే మంచి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, నేడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమూలంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించాలని, ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రారంభించామని అన్నారు.

సమాజాన్ని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వంటి కులాలకు మతాల పేరుతో విడదీయకుండా ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఆలోచన వచ్చినప్పుడు, ఇది సాధ్యమేనా అని నవ్వుల పాలు అంశంగా ప్రతిపక్షాలు భావించాయని, తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని బడ్జెట్లోనే స్పష్టంగా చెప్పిందని అన్నారు. విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు.

గత ప్రభుత్వాలు 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ రెసిడెన్షియల్ పాఠశాలలకు గత సంవత్సరం కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమేనని, ప్రజా ప్రభుత్వం 5 వేల కోట్లు కేటాయించినప్పుడు ఇది అవుతుందా అని ఎగతాళి చేశారని, సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే చేసే పని మంచిదైతే సాధ్యం కానిది ఏది లేదని, 5 వేల కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలకు ఖర్చు చేయబోతున్నామని అన్నారు.

శుక్రవారం ముఖ్యమంత్రి నేడు దసరా సందర్భంగా ఒకే రోజు 28 పాఠశాలలకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించు కున్నామని, అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించిన పాఠశాలలకు మొదటి విడతగా మంజూరు చేశామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గంలోని లక్ష్మీ పురంలో తాను, రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులందరూ తమ తమ నియోజక వర్గాలలో నేడు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ పాఠశాలలు పూర్తి చేసి పిల్లలు వీటిలో చదువుకునేలా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఈ పాఠశాలలు ఎలా ఉండాలి అనే అంశంపై ముఖ్యమంత్రి, తాను మూడు నెలలుగా కసరత్తు చేస్తున్నామని, ఏ స్థాయిలో ఉండాలి, ఎటువంటి సౌకర్యాలు ఉండాలి, విద్యార్థులకు ఏం నేర్పాలి, విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యం కల్పించడం మొదలగు అంశాలు విపులంగా చర్చించామని అన్నారు.

విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు ఈ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలకు పొందుపరిచిన తర్వాతనే భూమి పూజ చేస్తున్నామని అన్నారు. లక్ష్మీపురంలో స్థానిక పరిస్థితులు, స్థలం వివరాలు, గాలిలో తేమ, గాలి ప్రవాహం వంటి అనేక అంశాలను స్టడీ చేసి సాంకేతికంగా డిజైన్ తయారు చేసామని తెలిపారు.

విద్య అంటే కేవలం పాఠాలు చెప్పడం, పాఠ్యాంశాలు తెలుసుకోవడం మాత్రమే కాదని, విద్య మనల్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమని అన్నారు. ప్రపంచ విద్యావేత్తలు చెప్పిన విధంగా విద్య అంతిమ లక్ష్యం విముక్తి అని, ప్రపంచంలోనే అనేక అణగారిన పరిస్థితులకు పరిష్కారం, సమాంతరాలను తగ్గించేందుకు విద్య ద్వారా మాత్రమే సాధించ వచ్చని అన్నారు.

ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని, అందరికీ కామన్ క్రీడా ప్రాంగణాలు, ల్యాబ్, డైనింగ్ హాల్స్, వినోదం కోసం పనికి వచ్చే ఓపెన్ థియేటర్, క్రీడల కోసం క్రికెట్, ఫుట్ బాల్ స్టేడియం వంటి సౌకర్యాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో ఇది కోల్పోయా మనే భావం చిన్న పిల్లల మనసులో పోకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.

గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కరెంట్, కిటికీ, ఫర్నీచర్ తలుపులు వంటి కనీస అవసరాలు తీర్చలేదని, 1100 కోట్లు కేటాయించి, గ్రామాల్లో డ్వాక్రా మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వాటిని బాగు చేశామని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించామని అన్నారు. విద్యా శాఖపై సంపూర్ణంగా రివ్యూ చేసి 21,419 ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతులు కల్పించామని, దీని ద్వారా వారిలో విశ్వాసం పెంచామని, 34 వేల పైగా టీచర్లను పారదర్శకంగా బదిలీ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కారం చేస్తూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు మూసివేస్తారని అనుమానం ఉందని, పక్కా భవనాలు ఉన్న ఏ రెసిడెన్షియల్ స్కూల్ మూసి వేయడం జరగదని, కొత్తగా నిర్మించే పాఠశాలలకు భవన నిర్మాణం చేసి స్టాఫ్ కేటాయిస్తామని అన్నారు. కళ్యాణ మండపం, చిన్న, చిన్న షెడ్లలో ఉన్న పాఠశాల విద్యార్థులను ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల్లో భాగస్వామ్యం చేస్తామని అన్నారు.

లక్ష్మీపురం చుట్టు పక్కల గ్రామాలు సమాజంలోని రుగ్మతులపై పోరాటం చేశారని, స్వాతంత్ర్య పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి ప్రజల కోసం పోరాడిన మహనీయులు పుట్టిన గ్రామాలుగా వీటిని గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలు వృధా పోవద్దని, ఆ మహనీయులు నవ సమాజ నిర్మాణ కోసం పని చేశారని అన్నారు.

సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి ఖర్చు చేస్తామని, ప్రతి ఒక్కరూ ఎదగాలని, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేందుకు కావలసిన నిర్ణయాలు తీసుకుంటామని, వీటిని అడ్డుకునేందుకు కొంతమంది విష ప్రయత్నం చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేసి ముందుకు పోదామని, అడ్డంకులకు భయపడి అభివృద్ధి ఆపుతామని ఎవరైనా అనుకుంటే పొరపాటు అని అన్నారు.

నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, తాను 7 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని, తాను పడిన ఇబ్బందులు ఎవరు పడవద్దనే సంకల్పంతో, ప్రతి తల్లి కోరికలను దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను పరిశీలించేందుకు అనేక మంది వస్తారని, వారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాతర్లపాడు నుంచి గోవిందాపురం 6 కి.మి. రోడ్డు 20 కోట్లతో, రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం 6.8 కోట్లతో, లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్డు మంజూరు చేశామని అన్నారు. మాకు భేషజాలు, శషభిషలు లేవని, ప్రజలకు మంచి జరిగే ఏ విషయం పైనైనా సలహాలు అందిస్తే తప్పనిసరిగా పాటిస్తామని అన్నారు. మన రాష్ట్రం ప్రగతి శీలగా ఉండాలని కోరుకునే మేధావులు, విద్యా వంతులు ఈ పాఠశాలలను మెరుగ్గా నిర్వహించేందుకు సలహాలు సూచనలు అందించాలని ఉపముఖ్యమంత్రి కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిలి మాట్లాడుతూ, రెండు నెలల క్రితం ఉప ముఖ్యమంత్రి రివ్యూ సమావేశం నిర్వహించి ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని విద్యార్థులలో ఎలా పెంచాలని చర్చించారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పనలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాత్ర కీలకమైందని అన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన వస్తువులతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు.

విద్యార్థులు చాలా మంది హైదరాబాద్ కు చదువు కునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలలు నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. మనం నిర్మించే పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మనం ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు ఒకే చోట విద్య అభ్యసిస్తారని తెలిపారు. విద్యతో పాటు ప్రపంచ క్రీడా సదుపాయాలు, సాంస్కృతిక కళల పెంపుదలకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరు పిల్లలు ఎదగాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న లివైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూలి, లక్ష్మీపురంలో నేడు పండుగ వాతావరణం ఉందని, అన్ని వర్గాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను డిప్యూటీ సీఎం రూపకల్పన చేశారని అన్నారు.

ప్రైవేటుకు ధీటుగా విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలు రూపొందించామని, ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సాధించాలనే ఉద్దేశ్యంతో వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమాజ బలోపేతంలో ఆర్ ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలకం : తోకల శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : హిందూ సమాజాన్ని బలోపేతం చేయడానికి, హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి



అన్నారు. చార్మినార్ భాగ్ ఆర్ ఎస్ ఎస్ శత వసంత విజయ దశమి పథ సంచలన్ విజయ దశమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశపు ఆధ్యాత్మిక, నైతిక సంప్రదాయాలను పరిరక్షించడం ఈ సంస్థ ఆశయమని వివరించారు. హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా భావించడమే కాకుండా వ్యాప్తి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్ గుప్తా, లింగం సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, రావుల భాస్కర్, సంతు గౌడ్, నర్సి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ, వెంకట రమణ గుప్తా, పాండు యాదవ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో అలకాపూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా మన బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్షిప్ మహాత్మా గాంధీ పార్కులో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను కౌన్సిలర్స్ పద్మారావు, ఆలస్యం నవీన్ కుమార్, శ్రీకాంత్ స్వామిల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఎత్తుకొని ఆడి పాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మణికొండలో బతుకమ్మ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ ఉత్సవాలను నిర్వహించిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కె.రామకృష్ణరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరాను పురస్కరించుకొని కార్మికులకు రూ.3 వేల అందజేత



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 11/ అక్షరం న్యూస్ : దసరా ఉత్సవాలను ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. శుక్రవారం నార్సింగ్ మున్సిపాలిటీ కోకాపేట్ కమ్యూనిటీ హాల్లో దసరా పండుగాను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు, విద్యుత్ కార్మికులకు వాటర్ మ్యాన్ లకు దసరా పండుగ బోనస్ గా మొత్తం 30 మందికి కలిపి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం పని చేసే కార్మికులకు అండా ఉంటామన్నారు. దసరా ఉత్సవాలను సంతోషంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశ్యంతో డబ్బులు అందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి శివారెడ్డి, ఏ దుర్గేష్ యాదవ్, ఆర్. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదిలో పొగలు... అప్రమత్తతతో తప్పిన ప్రమాదం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 11: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గదిలో మంటలతో కూడిన పొగలు లేవడం... పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో ప్రమాదం తప్పిన సంఘటన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చోటు చేసుకుంది. పాఠశాలకు దసరా సెలవులు కావడంతో పాఠశాల తలుపులు, కిటికీలు మూసి వేశారు. పాఠశాల వెనుక భాగం ఖాళీ స్థలం ఉండడంతో గుర్తు తెలియని అకతాయిలు కిటికీ తలుపులు తెరచి పాత దుస్తులకు నిప్పంటించి కిటికీలోంచి పాఠశాల తరగతి గదిలో వేశారు. దీంతో పొగతో కూడిన మంటలు రావడాన్ని గమనించిన స్థానిక లు వెంటనే పంచాయతీ కార్యదర్శి కవితకు సమాచారం ఇచ్చారు. పంచాయతీ సిబ్బంది హుటహుటిన పాఠశాల వద్దకు చేర కుని అప్రమత్తంగా వ్యవహరించి తరగతి గది తలుపులు తెరచి నిప్పుతో ఉన్న పాత దుస్తులను చల్లార్చడంతో ప్రమాదం తప్పింది. కొందరు అకతాయిలే ఈ పనికి పాల్పడి ఉంటారని స్థానికులు తెలిపారు

## బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులను పాల్గొనాలని ఆహ్వానించిన జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులను కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న బతకమ్మ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యువజన నాయకులు అనిల్ మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తొమ్మిది రోజులు రకరకాల పూలతో బతుకమ్మను కొలుచుకుంటూ కలిసికట్టుగా ఒక చోట అందరూ ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటపాటలుతో నిర్వహించమని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటల పాడుతూ కోలాటంతో మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోకళ్యాణపు వెంకటయ్య, వరికొల్లి వంశి, చెడే వెంకన్న, గోగుల వెంకటయ్య, కళ్యాణపు మధు, కృష్ణ, శంకర్, శ్రీను తదితరులు ఉన్నారు

## తొమ్మిదవ రోజుకు చేరుకున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 11: విజయ దశమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం తొమ్మిదవ రోజుకు చేరుకన్నాయి. మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ భవనం ముందు ఏర్పాటు చేసిన దుర్గామాతకు మండల కేంద్రానికి చెందిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీనివాస శర్మ, బుస్సారి భాను, చీమలపాటి శ్రీనివాస్, రఘు, మధు. లక్ష్మణ్, లింగంపల్లి నర్సింగరావు, కిషన్, కాంటేవాడ రమేష్ రోహిత్, కొంరెల్లి, రాజ్ కుమార్, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మాధవ రావుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ ) అక్టోబరు 11: హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్సీ నియామక పత్రం అందుక న్న మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని మాధవ రావును గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవ రావును ఆదర్శంగా తీసుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాపోలు రామ్మూర్తి. నాయకులు ఓరుగంటి మనోహర్, కెమిడి పెద్ద బుచ్చయ్య, దశరథ, రాపోలు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అంటే కేవలం క్యాంపస్ మాత్రమే కాదు,




ప్రతి బిడ్డకు ప్రపంచస్థాయి విద్యను

అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధత... బీపీ నాయక్.

తెలంగాణలోని ప్రతి బిడ్డకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు చిహ్నం..

ఖమ్మం/ వైరా అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తో పాటు నేను మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం అత్యంత ఆనందాన్ని ఇచ్చింది.తెలంగాణ బంగారు భవిష్యత్తుకు ఈరోజు

ఒక చారిత్రాత్మక ముందడుగు వేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేయడంతో నాలో అపారమైన గర్వం, నమ్మకం మరియు ఆశను నింపింది. ఇది కేవలం భవన సముదాయం మాత్రమే కాదు, తెలంగాణలోని ప్రతి బిడ్డకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు చిహ్నం, విద్యారంగానికి అత్యధికంగా బడ్జెట్ కేటాయించడంతోపాటు, ప్రపంచ స్థాయి యూనివర్సిటీ మరియు ఒలంపిక్స్ స్థాయి నైపుణ్యాన్ని సాధించడం కోసం ఏర్పాటుచేసిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.ఈ పాఠశాల యువ తేజాలను తీర్చిదిద్ది, ప్రపంచ పోటి రంగంలో రేపటి నాయకులను తీర్చిదిద్దేందుకు, అవకాశాల వెలుగుగా ఉపయోగపడుతుంది. మీరు, మేము, మనం అందరం కలిసి పిల్లలకు ప్రకాశవంతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

## వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు, డ్రైన్ ల నిర్మాణ పనులు ఉండాలి.....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల...**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు, డ్రైన్ ల నిర్మాణ పనులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 27 లక్షలతో పుటాని తండలో చేపట్టిన అంతర్గత (5) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. కోటి 36 లక్షల 50 వేలతో బూడిదంపాడులో చేపట్టిన (27) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షలతో సూర్యతండలో చేపట్టిన ఒక సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ ఖమ్మం, పార్శీ బంధంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన... డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

21వ డివిజన్ పార్శి బంధం లో బతకమ్మ సంబరాలు, దేవి నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాడు మహార్నవమి సందర్భంగా పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, మారం శ్రీకాంత్, మంద నరేష్, మాణిక్యాల విప్లవ్, కటకం శ్రీనివాసరావు మల్లి బాబు యాదవ్ కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులు, వినాయక ఉత్సవ కార్యక్రమములు హిందువుల యొక్క ఐక్యతను, ఎప్పటికప్పుడు గుర్తు చేయడానికి దోహదపడుతుందని, అమ్మవారి దయవల్ల ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాని తెలిపారు. గత 22 సంవత్సరాలుగా పార్శీ బంధంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నామని, తొలిసారి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని, ఇలాంటి కార్యక్రమాల వల్ల సనాతన హిందూ ధర్మం సంరక్షించ పడుతుందని ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పిల్లలమర్రి వెంకట్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉదారపు సాయి, ఉదారపు వీరభద్రం, ఉదా రపు ఉపేందర్, వెంకటరమణ వంశీ, దాసరి ఉదయ్, మాటేటి రాము, ఉదారపు బాల వెంకట్, నాగరాజు, కిషోర్, ఉప్పలయ్య, మిరియాల పరశురాం, గుగ్గిళ్ళ వెంకటాచారి, శీలం నాగరాజు, , బద్దల వీరబాబు, బంది చోడు నరేష్ , శీలం పుల్లయ్య మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దలు భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## విద్య ప్రాథమిక అంశంగా ప్రజా ప్రభుత్వం పటిష్ట చర్యలు.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఆదర్శంగా రఘునాథపాలెం మండలంగా తీర్చిదిద్దుతున్నాం..
- రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల...



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, సమాజానికి కావలసిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20, 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారని ఆలోచించి, ప్రపంచంతో పోటీ పడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా దేశాలు ముందు ఉన్నాయని, వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని, అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని అన్నారు.గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని, ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు.మంచి భారతదేశ పౌరులు ఎలా ఉండాలని చాటే విధంగా తయారు చేసే స్వామి నారాయణ ట్రస్ట్ కంటే మిన్నగా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలను తయారు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథ పాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు.

రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, జిల్లాకు, రాష్ట్రానికి ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, అనేక ప్రాంతాలలో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని, కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్య నాణ్యమైన విద్య అందాలని ఆశిస్తారని, అది అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలు దోహద పడతాయని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు కలిపి నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులు, క్రీడా వసతులు, మంచి పౌష్టికాహారం అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు సంవత్సర కాలంలో సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు.

# సోలార్ విద్యుత్తుతో దేశాన్ని ఆకర్షించే విధంగా మారనున్న సిరిపురం ...

- వీలైనంత తొందరగా సోలార్ విద్యుత్ పనులు పూర్తి చేస్తాం ..
- పంటతో పాటు రైతులకు పవర్ ద్వారా
- ఆదాయం కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం ...
- రైతులపై భారం మోపకుండా ప్రభుత్వమే పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేస్తుంది ..
- సిరిపురం గ్రామ ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి...



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

సోలార్ విద్యుత్ పనులు పూర్తయిన తర్వాత సిరిపురం గ్రామం దేశాన్ని ఆకర్షిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాత్రి మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో వ్యవసాయ పంపు సెట్లకు, ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసిన తర్వాత ఇది ఎలా సాధ్యమైందో చూసేందుకు రావడానికి దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుంచి మంత్రులు అధికారులు గ్రామానికి క్యూ కడతారని చెప్పారు. ప్రకృతి ప్రసాదించే సూర్యరశ్మి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి అవసరాలకు సరిపోయే విధంగా వాడుకొని మిగిలిన విద్యుత్తును గ్రిడ్ కు అమ్మి అదనపు ఆదాయం అర్జించే విధంగా అభివృద్ధి చెందే సిరిపురం గ్రామం భవిష్యత్తులో దేశానికి మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి, మధిర నియోజకవర్గం లోని సిరిపురం గ్రామాన్ని సోలార్ విద్యుత్ గ్రామంగా మార్చడానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులు,

గృహ యజమానులపై రూపాయి భారం పడకుండా ప్రభుత్వమే పూర్తి పెట్టుబడి పెట్టి వాడుకున్న విద్యుత్తు పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన విద్యుత్తు కు సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వమే డబ్బులను చెల్లిస్తుందని దీని ద్వారా రైతులకు పంటలతో పాటు సోలార్ పవర్ అమ్ముకోవడం వల్ల అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపకల్పన చేసిందని వివరించారు. మార్పు రావాలి అభివృద్ధి చెందాలన్న ప్రగతిశీల భావాలు కలిగిన రైతులు ప్రజలు నాయకులు సిరిపురం గ్రామంలో ఉన్నందునే సోలార్ విద్యుత్తు పైలెట్ ప్రాజెక్టుగా ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గ్రామంలో సోలార్ విద్యుత్ పనులు ఎంత తొందరగా వీలైతే అంత త్వరగా పూర్తి చేస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వ్యవసాయంపై ఆధారపడిన మధిర నియోజకవర్గాన్ని వ్యవసాయంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికల రూపొందించుకొని ముందుకు వెళుతున్నట్లు వివరించారు. ప్రభుత్వంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం మధిర ప్రజలు ఇవ్వడం వల్లనే ఇలాంటి అభివృద్ధి పనులు చేయగలుగుతున్నానని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా స్వయం కృషితో రాణించేటువంటి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇండస్ట్రియల్ పార్కును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధన...

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 657 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన..
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పన..
- ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
- పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి...



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11( అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ :జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని, పాలేరు నియోజకవర్గంలో ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. విద్య పట్ల గడిచిన 10 నెలల కాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో చేసిన పనిని గమనించాలని అన్నారు. 657 కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేశామని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ లో ఉన్న 22 వేల టీచర్ల పదోన్నతులు, 34 వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేల 6 పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామని అన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 కోట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని , భవిష్యత్తులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణం లో క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామని అన్నారు. సుమారు 2750 నుంచి 3 వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్లు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో ఉంటాయని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాలలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్ గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఫోర్త్ సిటీ లో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ లను టాటా కంపెనీ తో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300 కోట్ల, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దు తున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్థులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు కార్యక్రమంలో లిఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి మాట్లాడుతూలి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. జాతీయ విద్యా కమిషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజ్ పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్ కు సూచించారు. విద్యార్థులు చాలా మంది ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చదువుకునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు.మనం నిర్మించే పాఠశాలలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రేనాల్ శ్రేష్ఠ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండలం తహశీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 11:

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా నియమితులైన ఎండి. బాషుమియా, తొటకూరి రమేష్, బంద కుమార్, గాదె రమేష్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. డైరెక్టర్లుగా నియమితులు కావడానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు, గంగిడి నర్సింహా రెడ్డి, కోళ్ల రవిగౌడ్, బొల్లం అజయ్, మేకల నరేందర్, బోనాసి క్రాంతికుమార్, లింగాజీ, నీలం యువరాజ్, కదారి నాగేష్, శివప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జీళ్ళచెరువు లో ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు..

## అక్కా చెల్లెలను సన్మానించి అభినందించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

కూసుమంచి: డీఎస్సీ లో ఉద్యోగం పొందిన జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మండవ హరికృష్ణ కుమార్తె ప్రియాంక, అలాగే కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన రెండవ కుమార్తే ఉదయశ్రీ లను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి, అభినందించారు. డీఎస్సీ లో 11వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మండవ ప్రియాంక గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందించారు. కాగా శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయం కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రియాంక, కొత్తగూడెం లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆమె సోదరి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రిని కలిసి మాట్లాడారు. తండ్రి మండవ హరికృష్ణ ఫారెస్ట్ లో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కుమార్తె ప్రియాంక డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్ట్ కు ఎంపికైయ్యారు. ఆమె సోదరి కానిస్టేబుల్ గా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారిని అభినందించారు. స్వీట్ నోట్లో పెట్టి, శాలువాలు కప్పి ఇంట్లో ముగ్గురు ఉద్యోగం పొందడం సంతోషకరమని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, చిలకబత్తిని రామారావు, గోపి సింహాద్రి తదితరులు హాజరైయ్యారు.

# మిత్రునికి ఆర్థిక సహకారం..



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 11(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో తమతో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడు ఎర్ర రాజును తోటి మిత్రులు అతని తల్లి సుగుణ మరణించగా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.13,500 ఆర్థిక సహకారం అందించారు. ఇటీవల తల్లిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న స్నేహితునికి చేయూత ఉంటుందని సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఇందులో పోలు శ్రీకాంత్, రమేష్, మహేష్, అరుణ్, భాగ్యరాజు, శివ కుమార్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11( అక్షరంన్యూస్)

ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో

జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ

ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి , కుక్కల హనుమంత రావు, హఫీజ్, రామ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగా నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, వీరా రెడ్డి, సెట్రాం నాయక్, రాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్11(అక్షరం న్యూస్):

పదవ తరగతి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో తమ పాత స్నేహితులను కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసారు. పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలను వేదికగా చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చదువులు చెప్పిన గురువులను సన్మానించి, వారి ఆశీర్వాదం స్వీకరించారు. వివిధ ప్రాంతాలు, వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులతో పాఠశాల సందడిగా మారింది. ఈ సందర్భంగా హాజరైన వారికి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, అబ్దుల్ రఫ్, రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రుల్లో ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని వెంకన్నపేట (గూడూరు) గ్రామంలో శ్రీ సీతారామాలయం దేవాలయం నందుశ్రీ దుర్గా భవాని అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని దుర్గ భవాని అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించి,

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , కల్లూరు మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ చౌదరి, దీవెల రామకృష్ణ, రాయల రాము తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని స్టేడియంలో దసరా సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ...



జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: విజయదశమి పర్వదినం పురస్కరించుకుని శనివారం సాయంత్రం గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరిగే వేడుకలను ఏర్పాట్లను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పరిశీలించారు. సింగరేణి స్టేడియంలో అద్భుతంగా నిర్వహించే వేడుకలను సింగరేణి కార్మిక కుటుంబాలు, అన్ని వర్గాల ప్రజలు వీక్షించి వీక్షించాలని కోరారు. కార్పొరేషన్ తో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో వేడుకలు అత్యంత అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరింత ఆర్భాటంగా చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సింగరేణి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ అనంతరం శనివారం జరిగే దసరా వేడుకలను ప్రజలు సంతోషాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా చేయాలని దుర్గమ్మ వారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కార్పొరేషన్ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి సంస్థ జిఎం లలిత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు మారెల్లి రాజిరెడ్డి పెద్దెల్లి ప్రకాష్ స్థానిక పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ...



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలోనీ గవర్నమెంట్ స్కూల్లో గురువారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబరాలు ఆర్ఎంపి వైద్యుడు వెంకటేశ్వరరావు, పాముల ముత్యాలరావు,

పాలవెల్లి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు తయారుచేసి,బతుకమ్మ పాటలతో కోలాట నృత్యాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్ రామగుండం ఎన్టీపీసీ పర్యటన



జ్యోతి నగర్ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పిసి రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెస్ట్ సౌత్ ప్రేమ్ ప్రకాష్ శుక్రవారం రామగుండం ఎన్టిపిసి లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రామగుండం తెలంగాణ ప్లాంట్లను ఆయన సందర్శించారు. సిఐఎస్ఎఫ్ కాంప్లెక్స్ లోని కొత్తగా నిర్మించిన డీ టైప్ క్వార్టర్లను ప్రేమ్ ప్రకాష్ ప్రారంభించారు. ఎన్ టి పి సి రామగుండం ఎక్స్క్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు ఆధ్వర్యంలో కాకతీయ ఫంక్షన్ హాల్ లో సన్మాన సభ నిర్వహించారు. ఉద్యోగులు అధికారుల సంఘ నాయకులతో ఆయన పరిచయ సమావేశం నిర్వహించారు. ప్రేమ్ ప్రకాష్, శ్రీమతి. దక్షిణ్ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు మీను బాత్రాకు దీప్తి మహిళా సమితి ప్రెసిడెంట్ డాక్టర్ చిన్మయి దాస్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు స్వాగతం పలికారు. అనంతరం ఆర్ ఇ డి దంపతులకు సన్మానం చేశారుకార్యక్రమంలో ఉద్యోగుల భార్యలు కొత్త నైపుణ్యాలను పెంపొందించడంలో మరియు వారి వ్యక్తిగత వృద్ధిని పెంపొందించడంలో మహిళా క్లబ్ యొక్క ముఖ్యమైన పాత్రను మీను బాత్రా తన ప్రసంగంలో పేర్కొన్నారు.. క్లబ్‌లో చేరడానికి తమ భాగస్వాములకు మద్దతు ఇవ్వాలని ఆమె ఉద్యోగులందరినీ ప్రోత్సహించింది.

ప్రేమ్ ప్రకాష్ తన ప్రసంగంలో, టీమ్ రామగుండం యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు మరియు వారి అంకితభావాన్ని కొనసాగించడానికి ఉద్యోగులను ప్రేరేపించారు. ఈ ఏడాది 40 ఏళ్ల కార్యాచరణ నైపుణ్యాన్ని సాధించినందుకు బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం సన్మాన కార్యక్రమంతో ముగిసింది, ఇక్కడ శ్రీ ప్రేమ్ ప్రకాష్ మరియు శ్రీమతి. మీను బాత్రాను శ్రీ కేదార్ రంజన్ పాండు, డాక్టర్ చిన్మోయి దాస్, హెచ్ఆర్ (సౌత్) రీజినల్ హెడ్ ఎస్ ఎన్ పాణిగ్రాహి, జనరల్ మేనేజర్లు విభాగ అధిపతులు సీనియర్ సభ్యులు మరియు యూనియన్‌లు మరియు అసోసియేషన్‌ల ప్రతినిధులు సత్కరించారు. ఈ సమావేశానికి 200 మందికి పైగా ఉద్యోగులు హాజరయ్యారు. పిటిఎస్‌లోని ఆయుష్ వాటిక వద్ద చెట్ల పెంపకంతో కార్యక్రమం ముగిసింది.

## సయ్యద్ అబ్దుల్ ఖాదర్ కి నివాళులర్పించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

అన్నారుగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అన్నారు గూడెం కాంగ్రెస్ నాయకులు మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు మృత దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా అండగా ఉంటామని

హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు ఎల్లంకి వెంకటయ్య గుమ్మ వలరాజు,

ఎస్ కె జమాల్, నాగు ల్ మీరా,రాకేష్ తదితరులు ఉన్నారు.

# విద్యకు సురేష్ ప్రోత్సాహం అభినందనీయం ...

### అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్




ఖమ్మం/ వైరా అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

అమెరికాలో ఉంటూ బీద విద్యార్థులకు ఉన్నత చదువులకు లక్షలాది రూపాయలు సహాయం చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తూ, విద్యార్థులకు కొండబోలు సురేష్ గారు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అని ఖమ్మం అడిషనల్ పోలీస్ సూపరిండెంట్

ఎ .నరేష్ కుమార్ పేర్కొన్నారు వైరా గుట్ట బడి పాఠశాలలో ఉపాధ్యాయులు జీ.వి సూర్యప్రకాశరావు అధ్యక్షతన, వైరా పరిసర గ్రామాల నుండి ఎంబిబిఎస్ లో సీటు సాధించి ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేసే "ప్రోత్సాహక సభలో" ఆయన మాట్లాడుతూ విద్య మానవునికి గొప్ప ఆయుధం అని, సామాన్యుడిని అసమాన్యుడు,మహనీయుడిగా మార్చేది విద్య అని ఆ విద్య పొందడం పేదవారికి కష్టమవుతున్న సందర్భంలో అలాంటి బీద విద్యార్థులను గుర్తించి వీరికి ఆసరాగా నిలుస్తున్న కొండబోలు సురేష్ గారు, వారి అక్కగారు కొండబోలు లలితగారు అందిస్తున్న ప్రోత్సాహం అద్వితీయం అని వారి సహాయంతో విద్యార్థినులు ఎదగాలని కోరారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బాబు బయ్యన గారు మాట్లాడుతూ, కొండబోలు సురేష్ గారు మాతృదేశంలోనే కాక అమెరికాలో కూడా బీద విద్యార్థులకు ఉదారంగా సహాయం చేస్తారని ఎంబిబిఎస్ లో సీటు సాధించిన దిద్దుపూడి గ్రామానికి చెందిన శ్రీహర్షితకు ఈ సంవత్సరం బట్టల కు 5వేలు ఇచ్చి ప్రతి సంవత్సరం అవసరాన్ని బట్టి అయ్యే ఖర్చులను(సుమారుగా 90వేలును) కొండబోలు లలిత గారు అందజేస్తాననడం అలాగే సత్తుపల్లికి చెందిన ఎస్టీ విద్యార్థిని శివభార్గవి మెడిసిన్ చదువు కోసం కొండబోలు లలిత గారు ఆర్థిక సహాయం రూ"(35000/) గొప్ప విషయం అని బాసరలో చదువుతున్న కేజీ సిరిపురంకు చెందిన కొండూరి శివసాయి కి 15 వేలు, గొల్లపూడికి చెందిన షేక్ చాంధినీకు పది వేలు, ఇంజనీరింగ్ చదువుతున్న యం. ప్రణయకు 5వేలు ,నాగలక్ష్మి కి 5 వేలు సురేష్ గారు ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ,వైస్ చైర్మన్ సీతారాములు ,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్ రావు ,లయన్స్ క్లబ్ గవర్నర్ కాపా మురళీ కృష్ణ,లయన్స్ క్లబ్ వైరా బాధ్యులు వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ బాధ్యులు తోటకూర శ్రీకాంత్,ఉపాధ్యాయ సంఘనేతలు దొడ్డా వరప్రసాద్, పెనుగొండ ఉపేంద్రరావు, పాలపర్తి భాస్కరరావు, పాటి రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసా చారి,విశ్రాంత ఉపాధ్యాయులు నాగబత్తిని భాస్కరరావు, తదితర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నారు గూడెంలో అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు...

అంకమ్మ ఆలయంలో ఆడపడుచులు ఆటా ..పాటా...

పురవీధులు పులకరించేలా పూల జాతర ...

గ్రామంలో అట్టహాసంగా కొనసాగిన బతుకమ్మ శోభాయాత్ర...

మాజీఎంపీపీశ్రీనివాసరావు పిలుపుతో

పెద్దసంఖ్యలో కదిలిన ప్రజలు....



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గురువారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ..దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత తొమ్మిది రోజుల నుండి గ్రామంలో ఉన్న ఆడపడుచులు స్థానిక అంకమ్మ దేవాలయ ప్రాంగణంలో దుర్గామాతకు ప్రతిరోజు వివిధ రూపాలలో పూజలు నిర్వహించారు. అందులో భాగంగా తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ నవరాత్రి ఉత్సవాలు ఆఖరి రోజు బతుకమ్మ శోబయాత్రకు ఆయన పిలుపుమేరకు గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అత్యధికమంది ప్రజలు హాజరై గురువారం రాత్రి సద్దుల బతుకమ్మలతో గ్రామ పురవీధుల్లో కోలాట నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో,డిజె పాటలతో మహిళలు, యువతీ యువకుల కేరింతల నడుమ ఉత్సాహంగా బతుకమ్మ శోబయాత్ర జరిగింది,రాత్రి 9 గంటలకు ప్రారంభమైన బతుకమ్మ శోభయాత్ర అర్ధరాత్రి మూడు గంటల వరకు పెద్ద ఎత్తున కొనసాగింది అనంతరం ఎన్ఎస్పి కెనాల్ నందు అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మ సాగనంపారు..ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బతుకమ్మ సాంస్కృతిక సంబరాలు గ్రామ కన్వీనర్ దొడ్డ రమా, సొసైటీ డైరెక్టర్ మారెళ్ళ సరూప రాణి, కో కన్వీనర్ నున్న వేణు, దొబ్బల వాణి, దొడ్డ మమత,స్థానిక నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరావు, యంద్రాతి రామారావు, పెరసాని నరసింహారావు, గుమ్మ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..



ఖమ్మం/వైరా అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

వైరా లోని ఎన్ఎస్పి కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను కొత్త శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తొమ్మిది రోజులు రకరకాల పూలతో బతుకమ్మను కొలుచుకుంటూ కలిసికట్టుగా ఒక చోట అందరూ ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటపాటలుతో నిర్వహించమని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటల పాడుతూ కోలాటంతో మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారని శారద తెలిపారు. ఎన్ఎస్పి కాలనీలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త శారద తన్నీరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా విద్యుత్తు శాఖ అనుమాన్ కార్మికుల జీతాలు పెంపు పట్ల హర్షం...

**ప్రభుత్వానికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు..**

**టిజి యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్...**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , టీజీ యుఇఇయు – సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ విజ్ఞప్తుల పోరాటాల మేరకు ఎన్ పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు , ఐటిఐ లేని కార్మికులు జీతాలు పెంపుదల పట్లా యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలను టిజి యుఇఇయు – సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ కంపెనీ కమిటీ తరపున కార్యదర్శి ఎం.ప్రసాద్ తెలియజేశారు .

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

- **వేడుకగా అక్షరాభ్యాసాలు**

నిర్మల్,అక్టోబర్11(అక్షరంన్యూస్)

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించుకున్నారు.

## హైదరాబాద్ నగరంలో దారుణం

- **ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం**
- **దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు**

హైదరాబాద్,అక్టోబర్11(((అక్షరంన్యూస్)

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దారుణం చోటు చేసుకుంది. దేవి నవరాత్రుల సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గత అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి.. నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో అమ్మవారి భక్తులతోపాటు పలు హిందు సంఘాల నేతలు.. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు నాంపల్లి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్‌తోపాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోకి ప్రవేశించిన దుండగులు తొలుత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత ఆ ప్రదేశంలోని సీసీ కెమెరాలను పగలకొట్టారు. అనంతరం అమ్మవారి విగ్రహం చేతిని విరగొట్టారు. అంతేకాకుండా అమ్మవారి విగ్రహం వద్దనున్న పూజా సామాగ్రిని సైతం చెల్లాచెదురుగా పడేశారు. అమ్మవారి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం దుండగులు తొలగించారు.ప్రతి ఏడాది ఎక్కడో అక్కడ హిందు దేవతల విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని ఈ సందర్భంగా భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనం హిందూదేశంలో ఉన్నామా? లేకుంటే ఇస్లామిక్ దేశంలో ఉన్నామా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలు హిందు సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇంకోవైపు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది ఎగ్జిబిషన్ సొసైటీ, సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. అందులోభాగంగా ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే గురువారం రాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దాండియా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అయ్యే వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారని ఉన్నతాధికారులు తెలిపారు. అమ్మవారి విగ్రహాం ధ్వంసం ఘటన అర్ధరాత్రి లేకుంటే... శుక్రవారం తెల్లవారుజామున జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

**హైదరాబాద్, అక్టోబర్11** (అక్షరంన్యూస్)

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి.

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన



చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్దాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు.

దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తరభారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఆయుధ పూజకు ప్రాధాన్యం

**వాహన పూజలకూ ప్రత్యేకత**

హైదరాబాద్,అక్టోబర్11((అక్షరంన్యూస్)

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు.

## ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

**దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు**

విజయవాడ,అక్టోబర్11(అక్షరంన్యూస్)



అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరధృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాల న్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609